నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శుక్రవారం
23,మే, 2025

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి



**పెదపాడు-నవభూమి :**యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, ఇది వారి మెరుగైన జీవనానికి దోహదం చేస్తుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. వట్లూరులోని టెక్నికల్ ట్రైనింగ్ అభివృద్ధి సంస్థ (టీటీడీసీ)లో జిల్లాస్థాయి యోగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి బుధ వారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు నెలరోజుల పాటు యోగా మాసంగా పాటించి, జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా మంచి సాధనమన్నారు. జేసీ ధాత్రిరెడ్డి మాట్లా డుతూ యోగా ప్రాముఖ్యతను విస్తృతం చేసేందుకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్రపై రూపొందించిన యాప్‌ను ఆవిష్కరించి, వేముల ధర్మారావు ఆధ్వర్యంలో యోగా శిక్షణ నిర్వహిం చారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, ఆయుష్ ఆర్జేడీ లక్ష్మి సుభద్ర, డీఆర్డీఏ పీడీ విజయరాజు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుబ్రహ్మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహిస్తున్నందున యోగాంధ్ర%-%2025పై జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. యోగాం?ధ్రపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి హాజర య్యారు. అనంతరం జిల్లా అధికారులతో వీరిద్దరూ సమీక్షించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత

### డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన పోతునూరు యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్



**దెందులూరు మే 22 నవభూమి:**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పెదపాడు మాజీ జడ్పీటిసి దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గారపాటి సీత బాధ్యత లు చేపట్టిన సందర్భంగా దెందులూరు మండలం పోతునూరు శివారు ఉండ్రాజవరం తెలుగుదేశం పార్టీ యువ నేత యూనిట్ ఇంచార్జ్ బాయి రామప్రసాద్, తెలుగు యువత నాయకులు ఎర్నేటి రాంపండు గారపాటి రామసీతకు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన పలువురికి పూలదండ బొకేనా అందజేసి ఉండ్రాజవరం యూనిట్ ఇంచార్జ్ బాయి రాం ప్రసాద్ ,ఎర్నేటి పండు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా దారిబోయిన సత్యనారాయణ (సత్యం)ప్రమాణస్వీకారం



**దెందులూరు మే 22 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబు దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు చెన్ను గాంధీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు వ్యవసాయ మర్కెట్ కమిటీ చైర్మన్ గా గారపాటి రామసీత , డైరెక్టర్లుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా విజయరాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారి బోయిన సత్యనారాయణ (సత్యం)ను వైస్ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా విజయరాయి టీడీపీ నాయకులు ఈడ్పుగంటి గిరి,పెదర్ల రాంబాబు ,పెదర్ల నాని, మాగంటి రాంబాబు,తోకల రమేష్, తోకలు సీతా రాంబాబు,వట్టి నాగబాబు, ప్రసాద్,పలువురు ఈ కార్యక్రమంలో మడల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, దెందులూరు క్లస్టర్ ఇంచార్జీలు గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ బాబు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, యలమర్తి శీను బాబు, పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను ఘనంగా సన్మానించారు. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**దెందులూరు మే 22 నవభూమి :**హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఏలూరు దత్తాశ్రయం సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు 108 కలశాలతో తమలపాకులతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.హనుమంతునికి పలు రకాల పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా, కుటుంబ సమేతంగా, భక్తులతో కలసి స్వామి వారి పల్లకీ సేవ చేశారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.భీమడోలు గ్రామం తో పాటు గుండుగోలను గ్రామంలో ను జరిగిన హనుమాన్ జయంతి వేడుకలు లో భీమడోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి తనుజా స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొవ్వలిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దెందులూరు మే 22 నవభూమి** :దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో హనుమంతు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో హై స్కూల్ వెనకాల వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకాలు,పోలాభిషేకాలు, భక్తుల గోత్రనామాలు, అర్చనలు పూజలు చేశారు తదానంతరం భక్తులందరికీ ప్రసాదాన్ని అందించారు,శ్రీ భక్తాంజనేయ స్వామి అందరిని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.

# మా విజయాలు మీరిచ్చినవే.. కార్యకర్తల్ని మరువం

- ◆ జిల్లా మహానాడులో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ◆ సీఎం చంద్రబాబు చెప్పేదే చేస్తారు.. చేసేదే చెప్తారు
- ◆ 11నెలల్లో 7లక్షల కోట్ల పెట్టుబడి.. 10లక్షల ఉద్యోగాలకు రూపకల్పన



**అనంతపురం మే 22 నవభూమి :**ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని వారిని ఎప్పటికీ మరులేమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమంలో ఆయన సహచర ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ అధినేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారని అప్పుడు టీడీపీ పనైపోయిందని ప్రచారం చేశారన్నారు. కానీ ఎన్టీఆర్ స్థాపించిన ఆ పార్టీని ఎవరూ కదిలించలేరని కార్యకర్తలంతా ఎంతో కసిగా పని చేయడం వలన 164స్థానాల్లో విజయం దక్కిందన్నారు. ఈ విజయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఏదైతే చేయగలుగుతారో అదే చెప్తారని చెప్పింది కచ్చితంగా చేసి తీరుతారని దగ్గుపాటి అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలతో కీలకమైన హామీలు నెరవేర్చారన్నారు. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. వచ్చే నెల నుంచి అన్నదాత సుఖీభవ, అమ్మకు వందనం కింద రైతులకు, విద్యార్థులకు సాయం అందుతుందన్నారు. ఆగష్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ వలన 11నెలల్లో 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చి 10లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు చేశారన్నారు. అప్పట్లో కియా సంస్థను తీసుకుని రావడం వలన 30వేల మంది యువతకు ఉద్యోగాలు దక్కాయన్నారు. జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారని.. ఆయన సహకారం జిల్లా అభివృద్ధి జరుగుతోందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి గతం కంటే రెట్టింపు స్థాయిలో నీరు తీసుకునేలా చేస్తున్నారన్నారు. అలాగే పేరూరు, బీటీపీ ప్రాజెక్టులకు కూడా నీరందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూడేరులో ఎయిర్ పోర్టుకు భూసేకరణ కూడా జరుగుతోందన్నారు. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు వచ్చేలా చూడాలని మహానాడు వేదికగా మంత్రి పయ్యావులను కోరారు. త్వరలోనే డంపింగ్ యార్డులో చెత్త క్లియర్ చేసి..దానిని మరొక చోటుకు మారుస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# విద్యార్థి ప్రాణం నిలబెట్టిన దెందులూరు ఎమ్మెల్యే

- ◆ చింతమనేని సహకారంతో కుటుంబం మొత్తం ఉద్వేగంతో కన్నీటి వర్షం కురిపించిన విద్యార్థి కుటుంబం





**దెందులూరు మే 22 నవభూమి:**"చింతమనేని చొరవతో కోలుకున్న ఆనాటి పెట్రోల్ దాడిలో గాయపడ్డ బాలుడు - దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నేడు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి చేతుల మీదుగా బాలుడి కుటుంబసభ్యులకు మరో రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేత - తమ బిడ్డ ఈరోజు ప్రాణాలతో మాకు తిరిగి వచ్చాడు అంటే మీరే కారణం అంటూ భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు" డాక్టర్లు సైతం అతి కష్టమంటూ చెప్పిన తరుణంలో అన్ని విధాల తమ బిడ్డ ప్రాణాలకు అండగా నిలబడి, ఈరోజు తమ బిడ్డ నిండు ప్రాణాలతో జీవించేలా సహకరించి అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి గుడివాకలంక గ్రామానికి చెందిన మోరు రమేష్,సుమిత్ర దంపతులు కృతజ్ఞతలు తెలిపారు..ఏడాది క్రితం ఏలూరులోని సెయింట్ జేవియర్ స్కూల్లో ఏలూరు రూరల్ మండలం గుడివాక లంక గ్రామానికి చెందిన మోరు రమేష్ సుమిత్ర దంపతుల కుమారుడు మోరు సుదీర్ (13) ఏడవ తరగతి చదువుతూ అక్కడే ఉన్న సెయింట్ జేవియర్ హాస్టల్ లో ఉండేవాడు. అయితే జులై 24, 2024 అర్ధరాత్రి వేళ అదే హాస్టల్లో ఉంటున్న మరొక విద్యార్థి చేసినటువంటి దుర్ఘటనలో పెట్రోల్ శరీరానికి అంటుకుని నిద్రమత్తులో ఉన్న సుధీర్ అగ్ని ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే హాస్టల్ నిర్వాహకులు బాలుడిని సమీపంలోని పోజ్జోలి ఆసుపత్రికి తరలించారు. అయితే ఘటన సమాచారం తెలుసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు హుటాహుటిన విద్యానగర్లోని పోజ్జోలి హాస్పిటల్కు చేరుకొని బాలుడిని మెరుగైన చికిత్స అందించేలాగా ఏలూరు లోని జిల్లా సర్వజన ఆస్పత్రికి తక్షణమే తరలించాలని, అదేవిధంగా బాలుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ వైద్యాధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. అనంతరం బాలుడు పరిస్థితి మరింత క్లిష్టతరంగా ఉండడంతో బాలుడిని మరింత మెరుగైన వైద్యం అవసరం అంటూ విజయవాడకు తరలించారు.అయితే గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో బాలుడు చిన్న వయసు కావడంతో ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉందని డాక్టర్లు సైతం భావించారు. అయితే విషయం తెలుసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు విజయవాడలోనీ హాస్పిటల్ వైద్యాధికారులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో బాలుడు క్షేమంగా ప్రాణాలతో తిరిగి రావాలని, అందుకు ఎంత ఖర్చైనా సరే వైద్యం కొనసాగించాలని , ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా సహకారం అందిస్తామని అవసరమైతే అన్ని విధాలా కూడా సహాయ సహకారాలు అందిస్తామని, కానీ బాలుడు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ప్రాణాలతో క్షేమంగా తిరిగి వచ్చేలాగా చేయాలని అంటూ డాక్టర్లను కోరారు.ఈ నేపథ్యంలో బాలుడు వైద్యానికి కనీసం రూ.12 నుంచి 15 లక్షల పైగా ఖర్చు అవుతుందని తెలియడంతో చింతమనేని ప్రభాకర్ గారి పిలుపుమేరకు గుడివాకలంక గ్రామస్తులంతా కూడా ఎంతో ప్రేమాభిమానాలతో ముందుకు తరలివచ్చి సుధీర్ కుటుంబానికి అండగా నిలిచారు. బాలుడి వైద్యానికి కావలసినటువంటి ఆర్థిక సహాయానికి అవసరమైన డబ్బును ఇతర దాతల నుంచి కూడా పోగు చేసి ఆ విరాళాల డబ్బును ఎప్పటికప్పుడు విజయవాడలో హాస్పిటల్ కు అందించేవారు..దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు బాలుడి ప్రాణాలు కాపాడడం కోసం చేసినటువంటి ప్రత్యేక చొరవతో బాలుడు సుధీర్ ప్రస్తుతం సంపూర్ణంగా కోలుకొని తిరిగి తన ఇంటికి చేరుకున్నాడు. అదే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి సూచనల మేరకు బాలుడికి హాస్టల్ నిర్వాహక సంస్థ సైతం ముందుకు వచ్చి వారి తరపున ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.గురువారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారి శ్రీమతి లక్ష్మమ్మ సమక్షంలో హాస్టల్ నిర్వాహక సంస్థ ప్రతినిధులు గుడివాక లంక టిడిపి నాయకుల సమక్షంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు..ఈ సందర్భంగా తమ బిడ్డ ప్రాణాలకు అనునిత్యం అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి బాలుడి కుటుంబ సభ్యులు , గుడివాక లంక గ్రామ టిడిపి నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఒక బాలుడికి ప్రమాదం జరిగితే గ్రామస్తులంతా కూడా తమ సొంత కుటుంబ సభ్యులకి జరిగినట్లుగా భావించి అన్ని విధాల అండగా నిలిచిన గుడివాకలంక గ్రామస్తులందరినీ కూడా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు ప్రత్యేకంగా అభినందించారు...ఈ కార్యక్రమంలో ఏలూరులో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నంబూరు నాగరాజు, గుడివాక లంక టిడిపి నాయకులు జయమంగళ. దొరబాబు, గంటసాల. నాగరాజు , నేపాలా జగపతి బాబు , మోరు విజయరామరాజు , గంటసాల సుబ్రహ్మణ్యం గంటసాల భద్రాచలం , బలే వెంకటేష్ , మోరు సీతారామరాజు , గంటసాల కుటుంబరావు , ముంగర దుర్గయ్య , గుడివాకలంక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ కీలక ఆదేశాలు



**అమలాపురం మే 22(నవభూమి ప్రతినిధి )**అభ్యసన సామర్థ్యాలను పెంచి బడి మానివేస్తున్న వారి సంఖ్యను, ఉపాధ్యా యుల పని భారాన్ని త గ్గించేందుకు ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాల లను ప్రవేశపెట్టిందని ఆ దిశగా జూన్ 12 నాటికి పాఠశాలలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా మండల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి జూన్ 12 కి పాఠశాలల్లో మరమ్మ త్తు పనులు పూర్తిచేసి తరగతి గదులను, పాఠ్య పుస్తకాలను సిద్ధం చే యాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వచ్చే విద్య సంవత్సరం నుంచి తొమ్మిది రకాల పాఠశాలల తో పాటుగా క్లస్టర్ అకాడమిక్ టీచర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నా రు. నూతన విద్యా విధానం విద్యాహక్కు చట్ట ప్రకారం ఆదర్శ ప్రైమరీ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది ఉం డేలా చర్యలు తీసు కోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధి కొరకు మనబ డి - మన భవిష్యత్తు కింద పాఠశాల విద్యా కమిటీల కు మంజూరైన నిధులలో మిగిలిన నిధులు వివరా లను రెండు రోజులలో సమర్పించాలని ఎంఈఓ లను ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రీ పథకం కింద మంజూరైన మొదటి దశ పనులను ఈనెల 25 నాటికి, రెండవ దశ పనులను జూన్ 5 నాటికి పూర్తి చేయాలని ఆదేశిం చారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు సరఫరా కి సంబం ధించి ఇప్పటివరకు బెల్టులు ఆక్స్ఫర్డ్ నిఘం టువులు 80 శాతం పాఠ్యపుస్తకాలు సరఫరా కాబడ్డాయని మిగిలిన మెటీరియల్ జూన్ 5 నాటికి ప్రభుత్వం నుండి రానిపక్షంలో తన దృష్టికి తెస్తే పంపిణీకి చర్యలు గైకొంటామన్నారు. తరగ తి గదులు నిర్మాణంలో స్థల సమస్యను అధిగ మించేందుకు బహుళ అంతస్తుల భవనాలను నిర్మించాలన్నారు. పాఠ శాలల సివిల్ పనుల మరమ్మత్తులకు అవస రమైన ఇసుకను జిల్లా భూగర్భ గనుల శాఖ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని. అదేవి ధంగా ఒక్కొక్క పాఠశా లకు సిమెంటును 20 బస్తాలు లోపు అధికా రులు కొనుగోలు చేసేం దుకు అనుమతిని మంజూరు చేయడం జరుగుతుందన్నారు శా టిలైట్ ఫౌండేషన్ పాఠ శాలలో పూర్వక ప్రాథ మిక విద్య ను ఎల్కేజీ యూకేజీ ఒకటి రెండు తరగతులకు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా నిర్వహి స్తారని, ఫౌండేషన్ పాఠశాలను ప్రీ ఫై మరి ఒకటి రెండు, ఒకటి రెండు ఫౌండేషన్ తరగ తులు నిర్వహిస్తారని తెలిపారు ప్రీ పై మరి ఒకటి రెండు తరగతులు ఒకటి నుండి ఐదు తర గతులు ఉండే వాటిని బేసిక్ ప్రాథమిక పాఠ శాలలు అంటారన్నారు ప్రీపై మరి ఒకటి రెండు మరియు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించే ఆదర్శ ప్రాథ మిక పాఠశాలలో ప్రతి 30 మందికి ఒక టీచర్ ఉంటా రన్నారు. ప్రీ ప్రైమరీ ఒకటి రెండు తరగతులు మరియు ఒకటి నుండి 8 వరకు తరగతులు ఉండే వాటిని ప్రాథమికోన్నత పాఠశాలలు అంటార న్నారు. 6 నుండి 10 తరగతి వరకు ఉన్నత పాఠశాలలుగా నిర్వహి స్తారని,1 నుండి 10 తరగతులు ఇంటర్ బేసిక్ ఆదర్శ ప్రాథమిక పాఠ శాలలతోకూడిన ఉన్నత పాఠశాలలు గా నిర్వ హిస్తారన్నారు. 6 నుండి 12 వరకు తరగతులు ఉండే పాఠశాలను హైస్కూల్ ప్లస్ గా నిర్వహిస్తారన్నారు,(1 నుండి 12తరగతులు) 1 నుండి 10 వరకు ఉన్నత పాఠశాలు ఏర్పాటుచేసి ఇంటర్మీడియట్ను ప్రత్యేకంగా హై స్కూల్ ప్లస్ గా నిర్వ హిస్తారన్నారు ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆరేళ్ల వరకు వయసు పెంచి, విద్య హక్కు చట్ట ప్రకారం సవరిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష. సర్వ శిక్ష సహాయ ప్రోగ్రాం కోఆర్డి నేటర్ జి మమ్మీ. సీఎంఓ వివి సుబ్రహ్మణ్యం ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి

### అప్పన్నవీడు శ్రీ అభయ ఆంజనేయస్వామి జయంతి వేడుకలు



**దెందులూరు మే 22 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 24వ వార్షికోత్సవ హనుమజ్జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహిస్తున్నారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి కార్యనిర్వాహక అధికారి ఈవో పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు తమలపాకు అర్చన నిర్వహించారు. సోమవారం సుప్రభాత సేవ అర్చన దాతల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం 1008 చామంతుల పూలతో ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదండ రామాంజనేయ భజన సమాజం బిల్లనపల్లి మరియు రామాంజనేయ భజన సమాజం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం సాయి కృష్ణ కోలాట బృందం వారిచే కోలాటం నిర్వహించారు. సాయంత్రం వెండి బంగారు పుష్పములతో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నక్షత్ర హారతిని ఇచ్చారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థాన ఆవరణలో రాత్రి అనిల్ కుమార్ డాన్స్ ఇన్స్టిట్యూట్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం నవీన ఆర్కెస్ట్రా వారిచే మ్యూజికల్ నైట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు నిత్య ప్రసాదం సరఫరా ఆలయ కార్యనిర్వాహ కార్యదర్శి పితాని తారకేశ్వరరావు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ పరివేక్షణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

# వేసవికాలంలో సైతం మంచి పౌష్టికాహారం అందించేందుకు అంగన్వాడీలు కృషి చేయాలి

### పెదపాడు ప్రాజెక్టు ఏసిడిపిఓ రాజశేఖర్






**దెందులూరు మే 22 నవభూమి :**అంగన్వాడి కేంద్రాల్లోకి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూనే అంగన్వాడీ టీచర్లు సహాయకులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పెదపాడు ప్రాజెక్టు ఎ సిడిపిఓ సునీల్ రాజశేఖర్ అన్నారు.గురువారం దెందులూరు మండలం లోని పలు అంగన్వాడి కేంద్రాలను పెదపాడు ఏసీడిపిఓ రాజశేఖర్ పరిశీలించారు. చల్ల చింతలపూడి లోని గౌడీ వీధి కేంద్రంలోని కోడ్ నెంబర్ 127 ను పరిశీలించి చిన్నారులను పలు ప్రశ్నలు అడిగారు. చిన్నారులు చక్కగా ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దెందులూరు అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పోతునూరు గ్రంథాలయాన్ని వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### పోతునూరు గ్రంథ పాలకుడు జి రాంబాబు వెల్లడి



**దెందులూరు మే 22 నవభూమి :**వేసవి సెలవుల్లో విద్యార్థులు చక్కగా పోతునూరు శాఖ గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలని పోతునూరు గ్రంథాలయ పాలకుడు జి రాంబాబు అన్నారు. గురువారం దెందులూరు మండలం పోతునూరులోని పోతునూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులకు జీ రాంబాబు నిర్వహించారు. విద్యార్థులకు తెలివితేటలు పెరిగే విధంగా సాస్ పోటీలు కథల పోటీలు కంప్యూటర్ పరిజ్ఞానం పై అవగాహన పుస్తకాలు చదివించడం ఉన్నత విద్యకు అవసరమైన క్వశ్చన్ పేపర్లు చెప్పడం లాంటివి జి రాంబాబు నిర్వహించారు. 25 మంది విద్యార్థులు వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
23,మే, 2025

# ఇసుక కష్టాలకు చెక్!



**ఏలూరు-నవభూమి :**వర్షాకాలం అవసరాలకు ఇసుక నిల్వలను ఉంచుతూ ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు చేపట్టిన కసరత్తులు కొలిక్కి వచ్చాయి. ఈ మేరకు ఐదు స్టాక్ పాయింట్లలో ఈ నెలాఖరు నాటికి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను తరలించి నిల్వ ఉంచనున్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని తాడిపూడి ఇసుక రీచ్ నుంచి మన జిల్లాకు కేటాయింపుల్లో భాగంగా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రవాణా చేయడానికి టెండర్లను ఇటీవల ఖరారు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించారు. జీపీఎస్‌తో అను సంధానం కలిగిన పర్మిట్లకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా, తాజాగా మెట్రిక్ టన్ను ఇసుక చార్జీలను జిల్లా ఇసుక కమిటీ నిర్ధారించింది. ఉంగుటూరు వద్ద మెట్రిక్ టన్ను ఇసుక రూ.554, చింతలపూడి, ఏలూరుకు రూ.630, కైకలూరు, నూజివీడులకు రూ.730 ధరలను జిల్లా ఇసుక కమిటీ నిర్ధారించింది. ఉంగుటూరు నియోజక వర్గానికి చేబ్రోలు స్టాక్ పాయింట్‌ను కేవీవీఎస్ ఎన్ ఎస్టేట్స్, చింతలపూడి నియోజక వర్గానికి షన్వీ కనస్ట్రక్షన్స్, ఏలూరు నియోజ క వర్గానికి చొదిమెళ్ల వద్ద స్టాక్ పాయింట్ బీఆర్‌సీ కన్ స్ట్రక్షన్స్, కైకలూరు (చావలి పాడు), నూజివీడు (మీర్జాపురం)స్టాక్ పాయింట్ ను గోదావరి, కృష్ణా వాటర్ వేస్‌లు టెండర్లు దక్కించుకున్నాయి. వారంతా నిర్దేశిత గడువులోగా ఇసుక నిల్వలను తరలించడానికి ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు.నెలాఖరులోగా తరలింపుతాడిపూడి ఇసుక రీచ్ నుంచి జీపీఎస్ కూడిన రవాణా వాహనాలతో స్టాక్ పాయింట్లకు కాంట్రాక్టర్లు ఇసుక నిల్వ లను తరలించేలా ఏర్పాట్లు చేశారు. జూన్ మొదటి వారంలో రుతుపవనా ల తాకిడితో భారీవర్షాలకు అవకాశం ఉండ డంతో ఈలోగా అంటే ఈ నెలా ఖరులోగా ఐదు స్టాక్ పాయింట్ల వద్దకు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను తరలించనున్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### పెదపాడు శాఖా గ్రంధాలయ పాలకుడు. జాన్ బాబు






**దెందులూరు మే 22 నవభూమి ::**పెదపాడు శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులచే ముందుగా "చిదంబర రహస్యం"అనే పుస్తకం నుండి "చదువురాని కవి"అనే కథను చదివించడం,కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. అనంతరం రిసోర్స్ పర్సన్ పూడి రవికుమార్ గారిచే బ్రహ్మ సమాజ స్థాపకుడు, న్యాయవాది,రాజకీయవేత్త, ప్రముఖ సంఘసంస్కర్త "రాజా రామ్మోహన్ రాయ్" జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి ఈయన 1772 న బెంగాల్ లోని రాధానగర్ అనే గ్రామంలో హుగ్లీ జిల్లాలో జన్మించారు,వారు హిందూ స్త్రీలకు"సతి" దురాచారం ద్వారా అన్యాయం జరగకుండా కాపాడటమే కాకుండా స్త్రీలకు వారి తండ్రి,భర్తల ఆస్తిలో హక్కు ఉండాలని కృషి చేసిన మొట్టమొదటి వ్యక్తి రామ్మోహన్ రాయ్ అని కొనియాడారు.1823 లో"హిందూ స్త్రీల హక్కులపై దురాక్రమణ"అనే గ్రంథం కూడా రాసి సంచలనం సృష్టించారు. ఢిల్లీ చక్రవర్తి ఆయన సేవలకు మెచ్చి "రాజా"అనే బిరుదు నిచ్చారు, అప్పటినుండి ఆయన"రాజా రామ్మోహన్ రాయ్"అయ్యాడు అని తెలియజేశారు. తరువాత రిసోర్స్ పర్సన్ శ్రీ వి. సత్యనారాయణ గారు స్పోకెన్ ఇంగ్లీష్ లో భాగంగా కూరగాయలను ఇంగ్లీషులో ఏమని పిలుస్తారో వాటిని తెలుగులో ఏమని పిలుస్తారో వాటి అర్థాలను విద్యార్థులకు వివరించి నేర్పించడం జరిగినది. ఆటవిడుపులో భాగంగా వాలిబాల్ ఆట గురించి వివరించి ఆడించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు 12 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో జరిగినది. పాల్గొన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగినది అని తెలియజేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్

### రాధమ్మ. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత






**దెందులూరు మే 22 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని గౌడ వీధిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శ్రీమతి రాధమ్మ దంపతులు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు జనసేన పార్టీ ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, పూజారి రాజశేఖర్,దోరేపల్లి రమేష్, పూజారి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. మద్దా దయానంద రాజు, మేక నాగన్న, పామర్తి వెంకటేశ్వరరావు, మిద్దే ధర్మయ్య, మట్టా సత్యనారాయణ లో వేద పండితులతో పూర్ణకుంభంతో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీతకు, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శ్రీమతి చింతమనేని రాధమ్మ దంపతులకు శాలువ పూలదండ బొకేనా అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన భాజాపా కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

### పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దగ్గుపాటి

**అనంత పురం మే 22 నవభూమి :**అనంతపురం నగరంలో జరిగిన హనుమజ్జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. గురువారం ఉదయం నగరంలోని 2వ రోడ్డు, కోర్టు రోడ్డులలో గల అభయాంజనేయ స్వామి దేవాలయాలకు వెళ్లారు. ఆలయ నిర్వాహకులు, పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి నగర ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.



### బీసీ మహిళ జడ్పీ చైర్మన్

# బోయ గిరిజమ్మకు క్షమాపణ చెప్పాలి



**అనంతపురం మే 22 నవభూమి :**జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అనుమతి లేకుండా వారి ఛాంబర్‌లోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన ముగ్గురు శాసనసభ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రచెర్ల హరి ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ వారి వైఖరిని వారి దౌర్జన్యాన్ని ఖండిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రవర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రథమ మహిళ క్యాబినెట్ హోదాలో ఉన్న ఒక మహిళా చైర్ పర్సన్ ని తన అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి ప్రవేశించడమే కాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ ను , సీఈఓ ను సభ్య సమాజం తలదించుకునేలా గట్టిగా అరుస్తూ,దూషిస్తూ, దౌర్జన్యం చేయడం ఏమిటని సమాజంలో మొదటి మహిళ జిల్లా పరిషత్ చైర్మన్ కి రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో దౌర్జన్యం చేసిన ఎమ్మెల్యేలు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేకపోతే మరెన్నో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో లేని కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని వాటిపై ప్రజా సమస్యలపై,ప్రజా బాగోగులపై,ప్రజల ఇబ్బందులపై, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించకుండా ఇలాంటి చిన్న చిన్న విషయాలపై రాద్ధాంతం చేయడం తగదని హితవు పలికారు. తక్షణమే బీసీ మహిళా జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మకు క్షమాపణ చెప్పి తీరాలని లేకపోతే బీసీ ఎస్సీ ఎస్టీలు ముఖ్యంగా వాల్మీకులు వ్యతిరేకతను కూటమి ఎమ్మెల్యేలు చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కుళ్లాయప్ప,కనగానపల్లి మాజీ జెడ్పిటిసి అంకె లక్ష్మన్న,జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు,విద్యార్థి నాయకులు గంగవరం శశి,నసనకోట ముత్యాలు,మాదాపురం అనిల్,ఉపాధ్యక్షులు యోహాను ఏపీ కార్మిక సంఘం నాగేంద్ర, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నరేష్, రవికుమార్ నాయక్,జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు తాటికొండ నాగరాజు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షుడు సాకే వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం

◆ సర్వేపల్లి నియోజకవర్గం నాయకులు,కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మే 22,(నవభూమి)::**సర్వేపల్లి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా.. పార్టీ అండగా ఉంటుందని.. ఎవరు అధైర్పడవద్దని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి భరోసానిచ్చారు.నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ మండల కన్వీనర్లు,నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు, అధికారులు తమను ఇబ్బంది పెడుతున్న తీరును పలువురు వైసిపి నేతలు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్రంలో ప్రజలు 11సీట్లు ఇచ్చినప్పటికీ జగన్మోహన్ రెడ్డి మొదటి రోజు నుంచే వైఎస్ఆర్సిపి నేతలు ప్రతి ఒక్కరు ప్రజలకు తోడుగా ఉండాలని సూచించారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు.. ఈ రోజు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని గుర్తు చేశారు.ఈ క్రమంలో అధికారి పార్టీ నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధిస్తున్నారని, అందులో భాగంగా పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించడం,వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడడం అడ్డు అదుపు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.వైసిపి నేతలను ఇబ్బంది పెట్టిన వాళ్ళని.. రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో వారి పై అక్రమ కేసు బనాయించి,బెయిల్ రాకుండా చేస్తున్నారని ఆరోపించారు.అయినప్పటికీ సర్వేపల్లి నియోజకవర్గంలో నేతలేవరు భయపడకుండా పార్టీ కేడర్ ఈ రోజు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కష్టకాలంలో ఈరోజు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని. వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తుంచుకుంటారని, వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని,ఈ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 140 స్థానాలు కైవసం చేసుకోవడం తధ్యమన్నారు.అధికార పార్టీ నేతలు ఇబ్బందులకు గురి చేస్తే.. జిల్లా కలెక్టర్,ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి.. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.వైఎస్ఆర్సిపి నేతల సమస్యలను అవసరమైతే రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి న్యాయపరమైన మద్దతు కోరుతామని,అందుకు తాను ముందుండి మీలో ఒకడిగా నడుస్తానని.. భరోసానిస్తూ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

### ప్రభుత్వ పథకాల అమలులో

# లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు

◆ అనంతపురంలోని సాయినగర్‌లో ఉన్న 134వ చౌక ధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మే 22 : నవభూమి :**జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా కూడా లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీరో క్రాస్, 1వ క్రాస్, 2వ క్రాస్ లో ఉన్న కార్డుదారుల ఇల్లు వద్దకు వెళ్లి పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షేక్ అర్షియ, అరుణమ్మ, తదితర లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం తీసుకున్నారా, పంచదార తీసుకున్నారా, యూపీఐ పేమెంట్ తీసుకుంటారా, బియ్యం నాణ్యతగా ఉన్నాయా, డబ్బు ఏమైనా ఇచ్చారా, మీ డీలర్ ఎవరు, వారి పేరు ఏంటి, ఏ సమయానికి ఎండియు ఆపరేటర్లు వస్తారు, ఎప్పటినుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు, ప్రభుత్వ నుంచి వచ్చే బియ్యం, పంచదార, గోధుమపిండి నాణ్యతగా ఉన్నాయా, బియ్యంతో అన్నం వండుతారా, డీలర్ పట్ల ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా, తదితర వివరాలను వారి నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆర్టిజిఎస్ ద్వారా తీసుకునే ఫీడ్ బ్యాక్ లో అనంతపురం అర్బన్ మండలంలో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం యొక్క నాణ్యత బాలేదని చెప్పడం వల్ల దానిని అనలైజ్ చేసి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లు అందరూ కూడా ఎఫ్పి షాప్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల పనితీరు, వారిపైన ఉన్న ఫీడ్బ్యాక్ బట్టి ర్యాండంగా ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు ముగ్గురి ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడడం జరిగిందని, ఈ డిపో పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తెలియలేదని, అయితే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు ఉండకూడదనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రాథమిక డేటా ప్రకారం అనంతపురం రూరల్, గుంతకల్లు మండలాల్లో బియ్యం తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని, ఆ రెండు మండలాలపై దృష్టి పెడతామన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది ఎండియు ఆపరేటర్లు, దీపం పథకం కింద ఉన్న డెలివరీ బాయ్స్ ప్రవర్తనను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని, వృత్తిపరమైన ప్రవర్తన ఎలా ఉండాలి, ప్రభుత్వ నుంచి ఉన్న అంచనాలు ఏమిటి అనేది వారికి తెలియజేస్తామన్నారు. తర్వాత కూడా వారి పనితీరు బాలేకపోతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు సంబంధించి ర్యాండంగా తనిఖీలు ఉంటాయని, పథకాల అమలు బాగుండాలనేదే తమ ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు గురవుతున్న జనం

**ధవళేశ్వరం-(నవభూమి ):**ఇసుక చాలా ప్రమాదం.. ఎలా జారిపోతామో తెలియదు.. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో అలాగే జరుగుతుంది. వాహనదారులు వెళుతూ వెళుతూ పడిపోతే ఆ వెనుక వచ్చే వాహనాలు వారిపైనుంచి వెళ్లిన సంఘటనలు ఇటీవల కోకొల్లలు.. ధవళేశ్వరంలో చూస్తే ఇటీవల ఒక కానిస్టేబుల్ కుమార్తెను బైక్‌పై ఎక్కించుకుని రోడ్డు పక్కగా వెళుతున్నాడు.. ఇసుకలో బైక్ టైర్ జారింది.. అంతే అతను వెళ్లి బస్ వెనుక చక్రాల కింద నలిగి మృతిచెందాడు.. మరో ఘటనలో ధవళేశ్వరం సాయిబాబా గుడి వద్ద ఒక యువకుడు ఇసుకలో జారిపడ్డాడు.. ఆ వెనుక వచ్చే లారీ అతని మీద నుంచి వెళ్లిపోవడంతో నుజ్జునుజ్జయిపోయాడు.. సీతానగరం మండలంలోనూ అలాగే జరిగింది. అయినా అధికారుల్లో మాత్రం చలనం లేదు.. చూస్తూ ఊరుకోవడం తప్ప.. లారీలను అదుపుచేసే చర్యలు మాత్రం కానరావడంలేదు.. దీంతో ఏ రోడ్డు చూసినా ఇసుక మయమే!ఇసుక లారీలకు అడ్డూ అదుపూలేకుండా పో తోంది.. 40 టన్నుల లారీలపై కొండలా ఇసుక వేసుకుని రోడ్డంతా చిమ్ము కుంటూ వెళ్లిపోతున్నారు..అయినా అడిగే నాథుడు లేడు... టార్పాలిన్లు కప్పా లని నిబంధనలు ఉన్నా కనీసం పట్టించుకోవడంలేదు. అయినా ఆయా వాహనాలను ఆపి ఎక్కడా కేసులు నమోదు చేసిన ఘటనలూ లేవు. దీంతో ఆయా వాహనాల డ్రైవర్లు రెచ్చిపోతున్నారు.లారీ కేబిన్లపై సైతం ఇసుక వేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసు కోవచ్చు. జిల్లాలో ధవళేశ్వరం గాయత్రీ రేవు నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతోంది. ఆ రేవు దిగువ భాగంలో అటు రాజ మహేం ద్రవరం ఇటు ధవళేశ్వరం వైపునకు వెళ్లేందుకు మార్గం ఉంటుంది. భారీ ఇసుక లోడుతో దిగిన లారీలు ఇసుకను రోడ్డుపై చిమ్ముకుంటూ వెళుతు న్నాయి. గాయత్రి ర్యాంపు దిగువభాగంలో అయితే కిలోమీటర్ల లెక్కన ఇసుక పేరుకుపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మే 22 : నవభూమి :**హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అనంతపురం రూరల్ పరిధిలోని సోములదొడ్డి వద్దనున్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమజ్జయంతి మరియు 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రుద్రాభిషేకం, హనుమద్ హోమం, తదితర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. హోమాలను బెల్డోనా వేణుగోపాల శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ప్రమోద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చెరుకు వేణుగోపాల్, బి.రమణ, మురళి, ప్రసాద్, శ్రీధర్, కుమార్, ఆలయ పూజారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారి నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు



**మాడుగుల మే 22 నవభూమి :**మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి నూతన ఉత్సవ కమిటీ కి బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు ఆధ్వర్యం లో ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతనంగా 16 మంది ఉత్సవ కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో గండి మణికంఠ , మామిడి సత్తిబాబు , ఎలిశెట్టి గణేష్ , పుట్టా బలరాం , దర్మిశెట్టి త్రిమూర్తులు , పొలిమేర నాయుడు , ఎడ్ల నరసింహమూర్తి , పుట్టా దినేష్ , వేమన గోవింద , పాలకుర్తి క్రాంతి , కొట్టెడ అరుణ , బండారు సన్యాసి నాయుడు , జొన్నపిల్లి రమేష్ , ఎర్రంశెట్టి కొండలరావు , తాడి గణేష్ , కొప్పోజి రాజు ఎన్నికయ్యారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు శుభాకాంక్షలు తెలియజేసారు.


## వాడపల్లిలో రథశాల నిర్మాణానికి అచ్చెన్నాయుడు శంకుస్థాపన



**అమలాపురం . మే20.( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్ చార్జీ మంత్రి కింజవరపు అచ్చెన్నాయుడు గురువారం శంకుస్థాపన చేసారు. మంత్రికి ముందుగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచంతోపాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడు శనివారాల దేవుడుగా భక్తులకోర్కెలు తీర్చే వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారు ఈ ప్రాంతంలో ప్రచుర్యం పొందారన్నారు. స్వామివారి రథశాల నిర్మాణం 38 లక్షల రూపాయల నిధులతో చేపట్టడం జరుగుతుందన్నారు.మంత్రి వెంట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు పార్టీ నాయకులు అర్ది ఓ శ్రీకర్ తదితరలు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలకు కిట్లు పంపిణీ

**మత్రిపాడు (నవభూమి ):**క్రియా కార్యక్రమం ద్వార రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ అధేశాల మేరకు మత్రిపాడు మండలం జనసేన ప్రధాన డప్పు కొట్టు సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో కంప సముద్రం పంచాయతీలో జనసేన కార్యకర్తలకి కిట్లు ఆయన చేతుల మీదగా పంపిన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకి అండగా ఉంటామని ఆయన అన్నారు కార్యక్రమం లో జనసేన సీనియర్ నాయకులు రాచపాలెం శ్రీనాథ్, ప్రసాద్, రమేష్,పొట్లదుర్తి గిరి బాబు జనసేన కార్యకర్తలు అభిమానులు తధితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు నవభూమి :**ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని ఏఎస్పేట మండలంలో హనుమజ్జయంతి వేడుకలుగురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని కొండమీద కొండూరు, శ్రీ కొలను చిరమన ,అనుమ సముద్రం ,పెద్ద అబ్బిపురం ,చౌట భీమవరం గ్రామాలలో నిర్వాహకుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలు గ్రామాల్లో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమజయంతి సందర్భంగా శ్రీకొలను గ్రామములో కోదండరామస్వామి దేవస్థానం నందు ఆంజనేయ స్వామికి తమల పాకులతో ఆకుపూజ నిర్వహించారు. ఉభయకర్తలు కల్లూరు చంద్రారెడ్డి ,కార్తీక్ రెడ్డిలు స్వామి వారికి చందనపు, పూలమాలలు ప్రసాదాలు కైంకర్యం చేశారు. పూజలో గ్రామ మహిళలు తో దేవస్థానం కిక్కిరిసింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నాగిరెడ్డి తిరుపాలు రెడ్డి కుమారుడు వెంకటేశ్వర్లు రెడ్డి వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు అన్నప్రసాదాలు అందించారు. రాత్రికి భజరంగ్ ధళ్ ఆధ్వర్యంలో పాండురంగ స్వామి పండరిభజన తదనంతరం భక్తులు శ్రీనివాస్ గురువు సమక్షంలో అగ్నిగుండ ప్రవేశము నిర్వహించారు. భీమవరం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉభయ దాత వెంకట్ వారి తండ్రి



జ్ఞాపకార్థం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణ యోగతో సాధ్యం

### డియంహెచ్ఓ డా. ఈ బి దేవి



**అనంతపురం మే22 నవభూమి :**అంతర్జాతీయ యోగ దినోత్సవంయోగాంధ్ర "కార్యక్రమంలో భాగంగా వివేకానంద యోగ కేంద్రము వారి సహకారంతో ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం నందు యోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగాజిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా ఈ. బి. దేవి మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ అన్న నినాదం తో ఈ నెల 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఉదయం పూట తప్పనిసరిగా ఒక గంట పాటు యోగ చేసుకోవాలని దీని వలన మానసిక మరియు శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి లాల్యా నాయక్, డా రామ్ కుమార్ , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా పి. పద్మశ్రీ ,డి పి ఆర్ ఓ గురుస్వామి ,వివేకానంద యోగ కేంద్రం యోగ ఇన్స్ట్రక్టర్ ఆంజనేయులు , దివాకర్ ,డా లక్ష్మీనారాయణ , డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,మొదలగువారు పాల్గొన్నారు.

## ఇక నుంచి వారు ఉపాధి శ్రామికులు



**మాడుగుల మే 22 నవభూమి** జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే వారిని ఇకపై నుంచి ఉపాధి శ్రామికులు గా పేర్కొనాలని ప్రభుత్వం ఆదేశం చింది.జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాల్లో భాగంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పీ ఆర్ కమిషనర్ ఆదేశించినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు తెలిపారు.కావున ఇక నుంచి ఉపాధి హామీ పథకం లో పని చేసే వారిని కూలీలుగా కాకుండా శ్రామికులుగా పిలవాలని ఆయన అధికారులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## చుంచులూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మర్రిపాడు (నవభూమి ):**చుంచులూరు గ్రామంలోని శ్రీ అభయా ంజనేయ స్వామి దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, చుట్టుపక్క భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వివిధ రకాల అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు మరియు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై ఛార్జ్ షీట్లు దాఖలు చేయండి

### నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు,మే 22,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనుమతులు లేని నిర్మాణాలు,అనధికార కట్టడాలపై ఛార్జ్ షీట్లు దాఖలు చేసి యజమానులకు నోటీసులు అందజేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు,వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు దాఖలు అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు సమావేశంలో కమిషనర్ నందన్ పాల్గొని మాట్లాడారు. అనధికార కట్టడాల నిర్మాణాలను క్రమం తప్పకుండా వార్డు సచివాలయ పరిధిలో పర్యవేక్షించుకుంటూ,పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న కట్టడాలకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు .సచివాలయ పరిధిలోని ఇంటింటికి తిరిగి భవన నిర్మాణ అనుమతులు, ఇతర ధృవీకరణ పత్రాలను పరిశీలించాలని, ప్రతిరోజూ సచివాలయ పరిధిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నూతన నిర్మాణాలు, అదనపు కట్టుబడులను పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అనంతలో ఘనంగా మహానాడు సంబరాలు

◆ మహానాడు కార్యక్రమానికి హాజరైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు

**అనంత పురం బ్యూరో మే 22 నవభూమి :** అనంతపురం జిల్లా కేంద్రంలో ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మినీ మహానాడు సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే లు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ , అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పర్వాతనేని శ్రీధర్ బాబు, మాజీ మేయర్ మదమంచి స్వరూప, మాజీ గాండ్ల ఫెడరేషన్ చైర్మన్ విశాలాక్షి, మాజీ వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, కూచిహరి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి టి ,స్వప్న. గంజే నాగరాజు, దేగల కృష్ణమూర్తి, మాసులు చంద్రమోహన్, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వంలో తొమ్మిది లక్షల 74 వేల కోట్లు జగన్మోహన్ రెడ్డి అప్పు చేయడం జరిగిందని రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారన్నారు. ఆయన చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం వడ్డీలు కడుతుందని అన్నారు. మధ్యాహ్నం భోజనం పథకానికి, పౌష్టికాహారానికి వారి ప్రభుత్వంలో డబ్బులు కట్టకపోతే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ డబ్బులను చెల్లించడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అప్పులు చేయడం వల్ల 94 కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయన్నారు. రాయ దుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 పెన్షన్ ను 4000 పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 100% వైకల్యం చెందిన వికలాంగులకు కిడ్నీ బాధితులకు నెలకు ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో రోడ్లు వేయడంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం లో ఎక్కడా కూడా ఒక కిలోమీటర్ రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక విజన్ ఉన్న నేతని 2047 నాటికి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదును హైటెక్ సిటీగా మార్చిన ఘనత ఆయనకె దక్కుతుందన్నారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలన్నిటిని అమలు చేస్తున్నామన్నారు. జూన్ 12న తల్లికి వందనం , రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి 16000 కోట్లు అప్పులు ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో అమరావతి రాజధాని నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తి చేస్తారన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎం పి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాల్లో పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదేళ్ల కాలంలో ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. అమిలినేనిసురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుమారుడు నారా లోకేష్ ఇతర దేశాలకు వెళ్లి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఈ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఎంతో దోహదపడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రప్రదేశ్ కు మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.









# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

**బాపట-నవభూమి :**మే 21 నుండి జూన్ 21 వ తేది వరకు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరం నుండి యోగాంధ్ర క్యాంపెయిన్ అంశం పై జిల్లా అధికారులతో మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు,గ్రామస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ,జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి 5 లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. మే 21 నుండి జూన్ 21 వరకు అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ మాసమును యోగా మాసము అని పిలుస్తారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలో రెండు కోట్ల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. ఈ ప్రకారంగా బాపట్ల జిల్లాలో 8 లక్షల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఒక్కో మండలంలో 30 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి సచివాలయం ఉద్యోగి 300 మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.ప్రతి సచివాలయ ఉద్యోగి ఈ రిజిస్ట్రేషన్ ను ఇంటింటికి వెళ్లి వారికి నచ్చజెప్పి యోగా యొక్క ప్రయోజనాలను తెలిపి వారిచే రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. రాష్ట్ర మొత్తం మీద 5 రోజుల కోర్సులో పాల్గొనే 10 లక్షల మందికి యోగా దినోత్సవ సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు. ఈ 5 రోజుల కోర్సు కు ఒక్కో మండలం, ఒక్కో మున్సిపాలిటీ నుంచి 1326 మందిని ఎంపిక చేయాలన్నారు. జూన్ 21న రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి దీటుగా బాపట్ల జిల్లాలో సూర్యలంక, రామాపురం బీచ్ లో 2500 నుంచి 5000 మందితో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. అదే రోజు ప్రతి మండలం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి గ్రామాలలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలలో 300 నుంచి 500 మందితో, మండలాల్లో 5000 మందితో యోగా దినోత్సవం నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాలోని పీవీ పాలెం లో కేర్ యోగా న్యాచురోపతి కాలేజీ ఉందని అందులో 200 మంది వరకు విద్యార్థులు ఉన్నారని వారిని యోగా నేర్పేందుకు, అక్కడ పనిచేసే టీచర్లను యోగా గురువులుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా మే 31, జూన్ మాసంలో 6,13,19 తేదీలలో పర్యాటక ప్రాంతంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి స్థలాన్ని నిర్దేశించాల్సిందిగా పర్యాయటక శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 4 మున్సిపాలిటీలలో సీనియర్ సిటిజన్ లతో, జూన్ 9వ తేదీన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యార్థులతో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కలుపుకొని, ప్రతి కార్యక్రమంలో 500 మంది ప్రజలు పాల్గొనే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని బాపట్ల, మున్సిపల్ కమిషనర్ ను ఆయన ఆదేశించారు.మే 26 నుండి మే 30 వ తేది వరకు ప్రతి గ్రామంలో వివిధ రకాల యోగా పోటీలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోటీల్లో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. జూన్ 9వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారికి జూన్ 16 నుండి 18 వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రతి కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీల నిర్వహణ కొరకు గ్రామ, మండల,జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు నోడల్ అధికారిగా పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, కోఆర్డినేట్ అధికారులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు ఆయుష్ శాఖ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు తయారు చేయాలని కలెక్టరేట్ పరిపాలన విభాగ సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,విడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, పిడి డ్వామ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా అధికారులు,ఎంపీడీవోలు,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.





### ట్యాక్స్ రివిజన్ సర్వేకు

# అత్యంత ప్రాధాన్యత కల్పించండి


◆ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్


**నెల్లూరు,మే 22,(నవభూమి)::**నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటికి తిరిగి నిర్వహించే టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు,వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 22వ డివిజన్ పరిధిలో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నుల సవరణల సర్వేను పూర్తి చేయాలని, రెవెన్యూ వసూళ్లలో గత ఆర్థిక సంవత్సరం కన్నా మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని మేజర్, మైనర్ డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను, సిల్టు ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. బి.వి నగర్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. కేఎన్ఆర్ పాఠశాల పరిసర ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణలను గుర్తించి వెంటనే వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ భవనాలకు కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. స్థానిక చిన్నపిల్లల ప్రైవేట్ స్కూలుకు కమర్షియల్ కు బదులుగా రెసిడెన్షియల్ అసెస్మెంట్ డిమాండ్ మంజూరు చేసిన కారణంగా సంబంధిత సచివాలయ అడ్మిన్ కార్యదర్శికి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.

స్థానిక మైపాడు గేట్ ప్రాంతంలో నూతనంగా జరుగుతున్న డ్రైను కాలువల నిర్మాణం పనులను కమిషనర్ తనిఖీ చేశారు. మురుగునీరు సాఫీగా ప్రవహించేలా తగిన ప్రమాణాలను పాటించి, నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో ఉండేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి రోడ్డు ఆక్రమణలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్డు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు.

37 వ డివిజన్ పరిధిలోని ఏసీ బస్సు షెల్టర్ల నిర్వహణ, ఉపయోగిస్తున్న ప్రయాణికుల సంఖ్య, పనితీరులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.







# విజయనగరంలోనే పేలుళ్లకు స్కెచ్

**విజయనగరం-నవభూమి :** విజయనగరం నడిబొడ్డున పేలుళ్లకు సిద్ధమవుతున్న తరుణంలోనే ఉగ్ర సానుభూతిపరుడు సిరాజ్ ఉర్ రెహ్మాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తాజాగా తెలిసింది. పేలుడు పదార్థాలు, వాటికి అవసరమైన పీవీసీ పైపుముక్కలు, ఇతర సామగ్రిని శనివారం( ఈనెల 17న) నాడే కొనుగోలు చేసి ఐఈడీ (ఇంప్రవైజ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) తయారీకి సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. ఉగ్రవాద సానుభూతిపరులు కొద్దిరోజులుగా పేలుడు పదార్థాలకు సంబంధించిన సామగ్రి సేకరణ, ఆన్‌లైన్‌లో వాటి కొనుగోలు వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. విజయనగరంలోని విజ్జీ స్టేడియానికి వెళ్లే రోడ్డులో రాజానగర్ వద్ద పేలుడు పదార్థాలు, ఇతర సామగ్రి ఉన్న బ్యాగుతో మోటార్ సైకిల్‌పై అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండగా పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లి విచారించారు. జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఐఈడీని పేల్చేందుకు నిర్ణయం తీసుకున్నట్టు విచారణలో నిందితుడు వెల్లడించినట్లు తెలిసింది. ఏప్రిల్ 20, 26, 30 తేదీల్లో ఉర్దూ పాఠశాల అడ్రస్‌తో ఆన్‌లైన్‌లో పేలుడు పదార్థాలు వచ్చినట్టు విచారణ అధికారులు గుర్తించారు. నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న రెండు సెల్‌ఫోన్లలో కీలక ఆధారాలు లభించాయి. సిరాజ్‌తోనే పాస్‌వర్డ్ చెప్పించి లాక్ తీయించారు. వాటిలో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి అన్నిరకాల సమాచార యాప్‌లు ఉండడంతో అధికారులు విస్తుపోయారు. అందులో సిరాజ్, సమీర్ మధ్య పేలుడు పదార్థాల సేకరణ, వినియోగంపై ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగాయి. వీరి మధ్య గంటల తరబడి చాటింగ్ సాగినట్టు సైతం గుర్తించారు.

## అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి అచ్చం నాయుడు





**అమలాపురం. మే20.( నవభూమి ప్రతినిధి)** అమలాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను మం,త్రి అచ్చం నాయుడు గురువారం ప్రారంభించారు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ లతో కలిసి ఆయన పేదలకు భోజనాన్ని అందించారు అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామన్నారు . పేద ధనిక తేడా లేకుండా అందరికీ ఆకలి తీర్చే ఈ అన్నా క్యాంటీన్లు పనిచేస్తున్నాయని ఈ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించాలన్నారు నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 15 రోజులకు ఒకసారి ఆర్టిజిఎస్ ద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని తద్వారా 98% పనితీరు బాగుందని అభిప్రాయం వెల్లడైందన్నారు ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లు ప్రతి నియోజకవర్గంలో ఉండాలని . సంకల్పించి మరో 70 అన్నా క్యాంటీన్ లను టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు ఇకపై 175 నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లో నడుస్తాయన్నారు అమలాపురంలో పండుగ వాతావరణంలో క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగిందని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ను నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్. జాయింట్ కలెక్టర్ నిశాంతి. అమలాపురం శాసనసభ్యులు ఐతాబత్తుల ఆనందరావు. ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు. అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు. ఆర్డీవో కే మాధవి. మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డిసత్య నాగేంద్రమణి. మెట్ల రమణబాబు. మున్సిపల్ కమిషనర్ కేవివి ఆర్ రాజు. తదితరులు పాల్గొన్నారు.

## బర్లీ పొగాకు రైతుకు అండగా కూటమి ప్రభుత్వం.. సీఎం చంద్రబాబు హామీ

### మంత్రులతో కార్యాచరణ, 24న బర్లీ రైతులతో ముఖాముఖి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**ఇసుకదర్శి, మే 22 (నవభూమి)** నల్ల బర్లీ పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పక్కా కార్యాచరణ సిద్ధం చేసింది. రైతుల వద్ద ఉన్న నిల్వలను కొనుగోలు చేసి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడుతో కూడిన మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రైతులను ఆదుకునేందుకు, బర్లీ రైతులకు న్యాయం చేసేలా ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించనుంది. దీనిలో భాగంగా ఈ నెల 24న ఉదయం 10:30 గంటలకు ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయానికి మంత్రులు రానున్నారు.మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, వ్యవసాయ అధికారులు, మార్క్‌ఫెడ్, పొగాకు బోర్డు అధికారులు, కంపెనీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంత్రులు, అధికారులు, కంపెనీలు, రైతులు చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తుందని అధికారులు తెలిపారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### ముస్లింల కోసం ఇప్పటికే బడ్జెట్‌లో 4376 కోట్ల రూపాయలు కేటాయింపు

**అనంతపురం మే 22 నవభూమి :** ముస్లింల సంక్షేమాని పెద్ద పీట వేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిరాయితీ గౌస్ మోద్దిన్ తెలిపారు. అనంతపురం జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ, టిడిపి నాయకులతో కలసి గౌస్ మోద్దిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్ మాట్లాడుతూ దేశంలో ముస్లింల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. వైసీపీ హయంలోనే మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేసిందని, హామీల పేరుతో మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు ఎప్పుడూ మైనార్టీల వెంట ఉన్నారని పేర్కొన్నారు.



### పిడిఎస్ సరుకుల పంపిణీకి

# అవకతవకలు జరగకూడదు







**బాపట్ల - నవభూమి :** ఎఫ్.పి షాపుల ద్వారా పిడిఎస్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రేషన్ డీలర్ల కు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్లో రేషన్ డీలర్ల ప్రెసిడెంట్లు , సెక్రటరీలతో ఆయన సమావేశం నిర్వహించారు.పిడిఎస్ సరుకుల పంపిణీ ని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల ( ఎం.డి.యు ) నుండి ప్రభుత్వం తొలగించేందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. 2022 లో ఎండియులను ప్రభుత్వం ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు. ఎండియు పద్ధతిలో సరుకుల పంపిణీలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించుటకు ప్రభుత్వం కొత్త పద్ధతిని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి కొత్త పద్ధతి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఒకటో తేదీన షాపులను ప్రజాప్రతినిధుల తో ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. షాపుని, షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన రేషన్ మన షాపు అనే నినాదంతో ప్రతికూడలిలో పెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎఫ్ పి షాపులు తెరుచి ఉంచాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు సరుకులను పంపిణీ చేయాలన్నారు. ప్రతి కార్డుదారునీతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన వారికి మరియు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను అందజేయాలన్నారు. షాపుల్లో సరుకులు తాలూకు రేట్లు, బోర్డులు, తూకాలు కొలతల వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. షాపులకు లైసెన్స్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఒక వ్యక్తికి ఒక షాపు మాత్రమే ఉండాలని, ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ఉన్న వారిని తొలగించి ఆ షాపులను వీఆర్వో, వీఆర్ఏ ఎస్ హెచ్ జి గ్రూపులకు అందజేయాలని ఆయన అధికారులు సూచించారు. షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. షాపులకు తనిఖీ వచ్చిన సందర్భంలో సరుకు యొక్క నిల్వలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. పిడిఎస్ రేషన్ విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లైతే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించే వారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఇన్చార్జి లవన్న, పౌర సరఫరాల మేనేజర్ శ్రీనివాసరావు,రేపల్లె,చీరాల రెవిన్యూ డివిజన్ అధికారులు రామలక్ష్మి,చంద్రశేఖర్, రేషన్ డీలర్ల ప్రెసిడెంట్లు,సెక్రటరీలు పాల్గొన్నారు.

### ప్రజలు నివాసం ఉండే గ్రామాలను

# అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలి





**బాపట్ల-నవభూమి :**ప్రజలు నివాసం ఉండే గ్రామాలను అధికారులు సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పంచాయతీశాఖలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, గ్రామాల పరిశుభ్రతపై స్థానిక సాయి రామ్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయితీ అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. చెత్త దిబ్బలు, దుర్గంధం వెదజల్లుతున్న గ్రామాలను స్వచ్ఛంగా చేయాలన్నారు. ఇప్పటివరకు గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడంతోనే గ్రామాలు అపరిశుభ్రంగా మారాయని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రక్షాళన జరగాలి, ఇందుకోసం జూన్ 21వ తేదీ వరకు సమయం ఇస్తాను. ఆ తర్వాత గ్రామాలలో రహదారుల వెంట చెత్త కనిపిస్తే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేటి నుండి గ్రామసభలు నిర్వహించాలి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. చెరువులలో చెత్త వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. గ్రామాల రహదారులు, స్మశానాలు, వీధులు చెత్తతో దుర్గంధం వెదజల్లుతున్నాయన్నారు. ప్రజల ఆయుష్ తగ్గిపోతున్నా పంచాయితీ శాఖకు పట్టడం లేదన్నారు. చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరుపరిచేలా గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుళ్లిపోయే స్వభావం ఉన్న చెత్తను పచ్చ బుట్టలో, మిగిలినవి ఎర్ర చెత్త బుట్టలో వేయాలని ప్రజలకు వివరించాలన్నారు. చెత్త బుట్టలు ప్రజల ఇంటి వద్ద లేకపోతే పంచాయతీల నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేయాలన్నారు. మున్సిపాలిటీలు వీటిని పాటించాలన్నారు. చెత్త సంపద కేంద్రాలకు స్థలం లేకపోతే రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ్ ఆంధ్ర మిషన్ కింద అవసరమైన యంత్రాలు, చెత్త సేకరించే ట్రై సైకిళ్లను కొనుగోలు చేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత ఎంపీడీవోలదేనన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసి విక్రయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించాలన్నారు. సమష్టి కృషితోనే గ్రామాలు సుందరంగా మారుతాయన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు



బాధ్యత వహించాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పర్యావరణ పరిరక్షణతోనే సమాజానికి మేలు చేయవచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను వీధి వ్యాపారులు, ప్రజలకు వివరించాలన్నారు. ప్లాస్టిక్ నుంచి వచ్చే మైక్రో అణువులు ప్రజలకు ఎలా హాని చేస్తాయో వివరించాలన్నారు. మరుగునీటి వ్యవస్థ నిర్వహణ సరిగా లేక వచ్చే నష్టాలను అధికారులు గుర్తించాలన్నారు. మురుగు నీటి కాల్వలను ఎప్పటికప్పుడు పూడిక తీసి దిగువకు మురుగు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు రిట్రో ఫిటింగ్ విధానం అమలు చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా, అంటు వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. మరుగునీటి వ్యవస్థ పక్కాగా ఉంచాలన్నారు. ఐ వి ఆర్ యస్ విధానంతో అన్ని జిల్లాలకు ర్యాంకులు ఇస్తున్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ విధానంతో ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వమే నిర్వహిస్తుందన్నారు. అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతతో మెలగాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించి, ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయానికి సౌర విద్యుత్ వినియోగించుకోవడానికి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలన్నారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తెలిపారు. జిల్లాలో 459 పంచాయతీలు ఉండగా 367 పంచాయతీలకు చెత్త సంపద కేంద్రాలు ఉన్నాయన్నారు. 88 పంచాయతీలలో షెడ్లు లేవన్నారు. చెత్త సంపద కేంద్రాలకు 43 కి నీటి సౌకర్యం లేదని, 73 కి విద్యుత్ సౌకర్యం, 23కి రహదారులు లేవని వివరించారు. 17 పంచాయతీలలో చెత్త బట్టలు పంపిణీ చేయలేదని తెలిపారు. 1,673 క్లాప్ మిత్రాలు కావలసి ఉండగా ప్రస్తుతం 1,344 మంది పనిచేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని మరింత బలోపేతం చేయండి

**విజయనగరం-నవభూమి :** తెలుగుదేశం పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసి ముందుకు నడిపించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. విజయనగరంలోని మెసానిక్ టెంపుల్ వేదికగా బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి మహానాడులో ఆయన కీలకంగా ఉపాన్యాసించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులంతా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏడాది కాలంలో వివిధ నియోజకవర్గాల్లో మరణించిన టీడీపీ కార్యకర్తలకు సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున అధ్యక్షతన ప్రారంభమైన సభలో అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు 2019 నుంచి 2024 వరకూ ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఐదేళ్ల పిచ్చోడి (జగన్) పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఆ సమయంలో విజయనగరంలో మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా వినియోగించడం వల్లే ప్రస్తుతం విజయనగరానికి ఉగ్ర లింకుల మరక అంటిందన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీల్లో(సూపర్ సిక్స్)లో తొలి ఏడాదే ఐదు ప్రజల ముంగిటకు చేరాయని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించడం మరిచిపోతే, చైతన్యం తేకపోతే ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చేసింది చెప్పాలన్నారు. శాసనసభ మాజీ స్పీకర్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు కావలి ప్రతిభాభారతి మాట్లాడుతూ, దేశంలో ఏ పార్టీకి లేని విధంగా టీడీపీకి కార్యకర్తలు ఉన్నారన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏడాదిలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మహానాడు సభలు పూర్తయ్యాయని, రాష్ట్రస్థాయి మహానాడును కూడా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, పార్టీలో సామాన్య కార్యకర్తకు సైతం గుర్తింపు ఉంటుందని చెప్పేందుకు తనకు లభించిన ఎంపీ పదవే నిదర్శనమన్నారు. సభకు అధ్యక్షత వహించిన కిమిడి నాగార్జున మాట్లాడుతూ, టీడీపీ నాయకులు కార్యకర్తల త్యాగాలు మరువలేనివని, వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు పార్టీ శ్రేణులు ఎంతో శ్రమించాయన్నారు. పార్టీ విజయనగరం జిల్లా పరిశీలకుడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణం తొలి దశ ఇప్పటికే పూర్తయిందని, మహానాడులోగా మిగతా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ దశలవారీగా ప్రారంభం కానుందన్నారు.

## ముగిసిన శ్యామలాంబ ఉత్సవాలు



**సాలూరు-నవభూమి :**సాలూరు గ్రామదేవత శ్యామలాంబ అమ్మ వారి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. 18న ఉయ్యాల కంబాలతో ఉత్సవాలు ప్రారంభయ్యాయి. 19న తోలెళ్లు, 20న సిరిమానోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. బుధవారం అనుపోత్సవంతో అమ్మవారి పండుగ ముగిసింది. బుధవారం వేకువజామున 3 గంటలు దాటిన తరువాత సిరిమాను, అంజలి రథం, ఘటాలు అమ్మవారి ఆలయానికి చేరుకున్నాయి. ఈ ఉత్సవాలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అంతా తానై నడిపారు. మూడు నెలలుగా అన్ని శాఖల అధికారులను సమావేశపరచి, వారిని సమన్వయం చేసుకుంటూ పండుగ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ రాంబాబు, సీఐలు అప్పలనాయుడు, రామకృష్ణ ఎంతగానో శ్రమించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో యంత్రాంగంతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు.పండుగ ప్రశాంతంగా జరిగింది: ఎస్పీ అందరి సహకారంతో సాలూరు శ్యామ లాంబ పండుగ ప్రశాంతంగా జరిగిందని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమ్మవారి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సిరిమానోత్సవం ముగిసిన తర్వాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రధాన కూడళ్లలో బ్యారికేడ్లను క్రమపద్ధతిలో తొలగించి, అన్ని మార్గాల్లో వెళ్లేందుకు అనుమతించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించామన్నారు. పోలీస్ శాఖ ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసినట్లు తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**పార్వతీపురం-నవభూమి :**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. అంతర్జా తీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆయుష్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర, మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌సీఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన యోగాంధ్ర ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారం భించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు చేశారు. యోగాంధ్ర పోస్టర్, యాప్‌ను కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెలరోజుల ముందు నుంచే గ్రామ, మండల స్థాయి యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిందని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ శోభిక, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఆయుష్ వైద్యాధికారి బి.సుశీల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి భాస్కరరావు, జిల్లా ప్రో గ్రాం అధికారులు ఎం.వినోద్‌కుమార్, టి.జగన్మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.జిల్లాలో జూన్ 21 వరకు ప్రతిరోజూ యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్‌కు వివరించారు. సీఎస్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యోగాపై లఘు చిత్రాలను రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పించనున్నామని కలెక్టర్ ఆయనకు చెప్పారు.

## ఇక డిపోల నుంచే రేషన్

**పార్వతీపురం-నవభూమి :** ఇకనుంచి రేషన్ సరుకులను డిపోల ద్వారానే పంపిణీ చేయనున్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (రేషన్ వాహనాలు) వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది. జూన్ 1 నుంచి డిపోల ద్వారా రేషన్ సరుకులను అందించేందుకు నిర్ణయించింది. దివ్యాంగులు, వృద్ధులకు మాత్రం వారి ఇంటికే సరుకులు అందించనున్నారు.జిల్లాలో పరిస్థితి..జిల్లాలో మొత్తం 2,81,251 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో తెలుపుకా ర్డులు 2,25,312, అంత్యోదయ కార్డులు 55,939, రేషన్ డిపోలు 578 ఉన్నా యి. ఈ కార్డులకు సంబంధించి గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభించిన 196 ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. వాస్తవానికి ఇంటింటికీ రేషన్‌ను అందిస్తామని చెప్పి ఆ వాహనాలను ప్రారంభించారు. అయితే, వాటిని వీధి చివరు లేదా ఊరు చివరిలో నిలిపివేసి అక్క డకు లబ్ధిదారులను పిలిచి రేషన్ సరుకులను అందిస్తున్నారు. నెలలో ఒకటో తేదీ నుంచి పదో తేదీ వరకు మాత్రం అత్యధికంగా ఈ వాహనాలు పనిచేస్తున్నాయి. మిగిలిన రోజుల్లో ఆ వాహనాలను సంబంధిత యాజమానులు తమ సొంత పనులు కోసం వినియో గించుకుంటున్న పరిస్థితి జిల్లాలో అత్యధిక శాతం ఉంది. బియ్యం అక్రమ రవాణాకు కూడా ఈ వాహనాలను వినియోగించేవారు. దీనివల్ల చాలామందికి రేషన్ సరుకులు అందేవి కావు. ఎండీయూ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దు చేసింది. జూన్ 1నుంచి డిపోల ద్వారానే రేషన్ సరుకులను పంపిణీ చేయాలని నిర్ణయించింది. దివ్యాంగులు, 65ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇబ్బందులు లేకుండా వారి ఇంటికే సరుకులు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది.గిరిజన ప్రాంతాలపై దృష్టిసారించాలి..గిరిజన ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు సక్రమంగా అందే విధంగా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని చాలా గిరిజన గ్రామాల్లో రేషన్ డిపోలు లేవు. వీరంతా కొండలు దిగి సమీప మైదాన ప్రాంతాల్లోని డిపోలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే ఇబ్బందులు తప్పవు.